# సూర్య

ఆదివారం
03 మార్చి 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# ప్రజా సేవకుడు" వేమిరెడ్డి"

**- పెద్ద ఎత్తున టిడిపిలో చేరిన నాయకులు**
**- చంద్రబాబుకు విపిఆర్ దంపతుల ఘన స్వాగతం**
**- ఇది దైవ నిర్ణయం.. ప్రభాకర్ రెడ్డి**









**నెల్లూరు ,మేజర్ న్యూస్** రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజా నాయకుడని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వి పి ఆర్ లాంటి గొప్ప నేత టిడిపిలో చేరడం అభినందనీయమన్నారు. శనివారం నెల్లూరు రూరల్ మండలంలోని కనపర్తిపాడులో లో ఉన్న వి పి ఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రబాబుకు విపిఆర్ దంపతులు ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిస్వార్థ సేవకుడని కొనియాడారు. విపిఆర్ టిడిపిలో చేరడంతో జిల్లాలో టిడిపికి మరింత బలం చేకూరిందని పేర్కొన్నారు. ఇటు కార్యకర్తలకు కూడా కొత్త ఉత్సాహం ఉరకలు వేస్తుందని చంద్రబాబు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభాకర్ రెడ్డి తపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. వేమిరెడ్డి సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని కూడా పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు.

**- ఇది దైవ నిర్ణయం.. వేమిరెడ్డి**

తెలుగుదేశం పార్టీలో చేరడం దైవ నిర్ణయంగా భావిస్తున్నానని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

మిగతా 2లో

## ధైర్యంగా పోరాడే వ్యక్తి నారాయణ

**- నారాయణ ఎవరికి భయపడరు**
**- ఎన్నో ఇబ్బందులు పెడుతున్న వైసీపీ నేతలు**
**- తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:ద**నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ హాల్ లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు టీడీపీలో చేరిక సందర్భంగా భారీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి

మిగతా 2లో

## కిలివేటి సంజీవయ్యను భారీ మెజార్టీతో గెలిపించండి.

**రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.**



**సూళ్లూరుపేట (మేజర్ న్యూస్):**సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాబోవు ఎన్నికల్లో పోటీ చేయబోతున్న కిలివేటి సంజీవయ్యను స్థానిక నాయకులు, కార్యకర్తలు తమ తమ వ్యక్తిగత

మిగతా 2లో

## రౌడీయిజం, అరాచక, దౌర్జన్యాలను, ఏమాత్రం సహించను

**- ఎంపీ ఆదాల**



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్...** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రౌడీయిజం, అరాచకం, దౌర్జన్యాలను, ఏమాత్రం సహించనని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఆదాల

మిగతా 2లో

# ప్రజా సేవకుడు" వేమిరెడ్డి"

అన్నారు. టిడిపిలో చేరుతున్నానని తెలిసి జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది తనకు మద్దతు తెలిపారని, వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. టిడిపి తరఫున నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనను గెలిపిస్తే ప్రజలకు మేలు చేస్తానని చెప్పారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పార్లమెంట్లో చర్చించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల బిజీ షెడ్యూల్లో కూడా అడిగిన వెంటనే జిల్లాకు వచ్చిన చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**– టిడిపిలో భారీగా చేరికలు**

రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతం రెడ్డి వినోద్ రెడ్డి, చేజర్ల సుబ్బారెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, మాజీ మంత్రులు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాశం సునీల్, టిడిపి అభ్యర్థులు కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, నాయకులు బీద రవిచంద్ర, చంచల్ బాబు యాదవ్, మను కాంత్ రెడ్డి, డాక్టర్ మస్తాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యంగా పోరాడే వ్యక్తి నారాయణ

ముఖ్యఅతిథులుగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విచ్చేశారు. చంద్రబాబుకు వీపీఆర్‌తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ టీడీపీ అగ్రనాయకులతో కలిసి ఘనస్వాగతం పలికారు. సభావేధికపై ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబుతో కలిసి నారాయణ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పలు అంశాలపై మాట్లాడారు. ఈ క్రమంలో మాజీ మంత్రి, నెల్లూరు నగర సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ గురించి ఆయన ప్రస్తవించారు. మృదుస్వభావి అయిన నారాయణ లాంటి వ్యక్తిని వైసీపీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెడుతున్నారో మీరందరూ చూస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. కానీ నారాయణ కూడా అందుకు ధీటుగా ఒకటే ఆలోచించారని చెప్పారు. తాను ఏ తప్పు చేయను.. చేయబోనని... తాను పోరాడుతూనే ఉంటానని ధైర్యంగా నిలబడిన వ్యక్తి నారాయణ అని కొనియాడారు. ఎవరేమి చేసుకున్నా ప్రజాసంక్షేమం, నెల్లూరు అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళుతున్నారని ప్రసంశించారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు నగర నియోజకవర్గం నుంచి నారాయణను గెలిపించుకుని వారందరికీ తగిన బుద్ధి చెప్పాలన్నారు.

# రౌడీయిజం, అరాచక, దౌర్జన్యాలను, ఏమాత్రం సహించను

ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. రూరల్ నియోజకవర్గంలోని 23వ డివిజన్ కు సంబంధించిన వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం 23 వ డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు లో శనివారం సాయంత్రం ఎంపీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి హాజరైన 23వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేనెక్కడున్నా అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షిస్తానని పేర్కొన్నారు. తాను ధర్మాన్ని మాత్రమే పాటిస్తానని, అధర్మానికి తన వద్ద చోటు లేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. తనకు ఇవే చివరి ఎన్నికలని, ఇక ఎన్నికల్లో పోటీ చేయనని మీ అందరి సహాయ సహకారాలతో ఎమ్మెల్యేగా గెలిచి మంచి చేసిన ఎమ్మెల్యేగా స్థిరస్థాయిగా నెల్లూరు రూరల్ ప్రజల గుండెల్లో నిలిచిపోవడమే నా జీవిత లక్ష్యమని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. 50 రోజులు కష్టపడి నా గెలుపు కోసం కృషి చెయ్యండి, ఐదేళ్లపాటు మిమ్మల్ని నా కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

నెల్లూరు రూరల్ ప్రజలంతా ఆదాల ప్రభాకర్ రెడ్డి వైపే ఉన్నామని అందుకోసం తామంతా సిద్ధం అని తమ మద్దతును వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,



ప్రజలు తెలియజేశారు. అంతకుముందు ఎంపీఆదాల కార్యాలయంలో క్రైస్తవ సోదరీ సోదరీమణులు నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంపీ ఆదరణ ప్రభాకర్ రెడ్డి ఘన విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, క్లస్టర్ -2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు లేబురు పరమేశ్వర్ రెడ్డి, 23వ డివిజన్ వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి అభిమానులు పాల్గొన్నారు.

# లారీ బస్సు ఢీ ప్రయాణికులకు గాయాలు

### పాలచ్చురు సర్పంచ్ కు గాయాలు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**లారీ బస్సు ఢీ కొని ప్రయాణికులకు గాయాలైన ఘటన మండలంలోని చవటకండ్రిగ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కే శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించారు. పోలీసులు కథనం మేరకు నాయుడుపేట నుండి శ్రీకాళహస్తి వెళ్తున్న రాపూర్ డిపో ఎక్స్ప్రెస్ బస్సును శ్రీకాళహస్తి నుండి నాయుడుపేటకి వస్తున్న లారీ ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుందని వారు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు 50 మంది ప్రయాణిస్తుండగా వారికి గాయాలయ్యాయని క్షతగాత్రులను అంబులెన్స్ సహాయంతో శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించామని వారు తెలిపారు. ఈ ప్రమాదంలో భాగంగా మండలానికి చెందిన పాలచ్చురు గ్రామపంచాయతీ సర్పంచ్ బస్సులో ప్రయాణిస్తుండగా గాయాలయ్యాయని వారు తెలిపారు.



ఎవరికి ప్రాణం నష్టం కలగలేదని వారు తెలియచేసారు. దీంతో స్థానిక ఎస్ఐ కే. శ్రీకాంత్ ఈ ప్రమాదం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు

## ఐదు సంవత్సరం లోపల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించండి .... తాహిశిల్దార్ శ్రీనివాస్ యాదవ్

**దక్కిలి మేజర్ న్యూస్ :** నేడు జాతీయ పల్స్ పోలియో దినోత్సవ సందర్భంగా మండలంలోని అప్పుడే పుట్టిన ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయాలని దక్కిలి తాహిసిల్దార్ జి శ్రీనివాస్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలో మొత్తం ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 4477 మంది ఉన్నారని. వారందరికీ అన్ని సచివాలయ పరిధిలో వైద్య సిబ్బంది , ఆశ వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు సహకారంతో పోలియో చుక్కలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలియో వ్యాధి నుండి తమ బిడ్డలను రక్షించుకునే బాధ్యత మన అందరదిని తాహిసిల్దార్ అన్నారు.

## కిలివేటి సంజీవయ్యను భారీ మెజార్టీతో గెలిపించండి.

విభేదాలను పక్కనపెట్టి కలసికట్టుగా పనిచేసే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. సూళ్లూరుపేట లో టి. వి. ఆర్. ఆర్. కళ్యాణ మండపంలో శనివారం రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూళ్లూరుపేట, నాయుడుపేట, ఓజిలి మరియు తడ సీనియర్ వైయస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సభ దువ్వూరు బాలచందర్ రెడ్డి. అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర నిర్వహించిన నాటి నుండి పార్టీని అంటిపెట్టుకుని ఉన్నామని, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కొన్ని సందర్భాలలో అసంబద్ధ నిర్ణయాలు తీసుకుంటూ టిడిపి వారికి కొమ్ముకాస్తున్నారని తన ఆవేదనను వ్యక్తం చేశారు. అలాగే సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి మాట్లాడుతూ మేము సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకి వ్యతిరేకంగా చాలా వరకు పోరాటం చేసాము కానీ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అధిష్టానం ఎవరినైతే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిందో వారికి మద్దతు తెలిపాలని జగన్మోహన్ రెడ్డి స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున మనకు మనకు అంతర్గత విభేదాలు ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి విజయాన్ని దృష్టిలో పెట్టుకొని సులూరుపేట వైసీపీ అభ్యర్థి అయినటువంటి సంజీవయ్యను అఖండ మెజారిటీతో గెలిపించాలని శ్రీమంత్ రెడ్డి కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి గారి మాట్లాడుతూ ఈ ఎలక్షన్ కిలివేటి సంజీవయ్యకు నెలవల సుబ్రహ్మణ్యం కు పోటీ కాదని చంద్రబాబు నాయుడు కి జగన్మోహన్ రెడ్డి కి జరుగుతున్న యుద్ధమని,ఈ యుద్ధానికి అందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. సులూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ నాకు తెలిసి నేను ఏ తప్పు చేయలేదని ఒకవేళ ఏదైనా తప్పు చేసి ఉంటే క్షమించండి అని మరీ మరీ ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే దానిని కచ్చితంగా ఎమ్మెల్యే సమక్షంలోనే నేను ఏ తప్పు ఉన్నా సరిదిత్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వైసిపి నాయకులు మరియు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవనాన్ని ప్రారంభించిన సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని మినీబ్కైపాస్ రోడ్డు నందు గల పి.టి.రంగరాజన్ పెట్రోల్ బంకు పక్కన రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన "కాశీ విశ్వేశ్వర బ్రాహ్మణ కర్మక్రతువుల భవనాన్ని నగర శాసనసభ్యులు డా॥ పి.అనీల్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ నగరంలోని బాలాజీనగర్, చుట్టుపక్కల ప్రాంతాలలో వేల మంది పేద, మధ్యతరగతి బ్రాహ్మణులు బాడుగు ఇళ్ళలో నివసిస్తున్నారని, ఎవరైనా మృతి చెందితే పార్థివదేహాన్ని ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కాక అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో దీనికి సంబంధించి 8 నెలల క్రితం భవనానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. కర్మక్రతువుల భవనాన్ని బ్రాహ్మణ పెద్దల ఆలోచనల మేరకు వారికి కావలసిన విధంగా భవన ప్లాన్‌ను తీసుకొని బ్రాహ్మణ సోదరులకు నా వంతు సహకారంగా కర్మక్రతువుల భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండ అవసరమైన ఫ్రీజర్స్, ఇంకా వస్తువులు ఏవైనా అవసరమైనచో వాటిని కూడ త్వరలో సమకూరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్తం ప్రతాప్‌రెడ్డి, మూలస్థానేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు నేతాజీ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎఫ్ పి ప్యానల్స్ ఉపయోగించి బోధన చేయాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్



**కోట, మేజర్ న్యూస్** ఐ ఎఫ్ పి ప్యానల్స్ ఉపయోగించి డిజిటల్ సాంకేతికతతో ఉపాధ్యాయులు బోధన చేయాలని డిఇఓ శేఖర్ అన్నారు. శనివారం కోట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని పిల్లలకు పిల్లలకు స్వయంగా డీఈవో వడ్డించారు. అనంతరంపాఠశాలఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. మండలంలోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఐఎఫ్ పి ప్యానెల్స్ లో రిమోట్ మేనేజ్మెంట్ సాఫ్ట్ వేర్ ఇన్ స్టాల్ చేసే ప్రక్రియలో భాగంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఓరియంటేషన్ శిక్షణ ద్వారా బోధన చేయాలన్నారు. టోఫెల్ ఆంగ్ల బోధనకుగానుప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థిని దత్తత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.





**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండలంలో ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఎస్ పేట చిరమణ పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ మంజులమ్మ డాక్టర్ జ్యోతి రాణి డాక్టర్ నాగ వినుత పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పీహెచ్సీ ఆధ్వర్యంలోపల్స్ పోలియో కార్యక్రమం పై విద్యార్థులతో కలసి అవగాహన ర్యాలీని నిర్వహించారు మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ సెంటర్ వరకు పల్స్ పోలియో అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ మంజులమ్మ,డాక్టర్. సురేష్,ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి స్థానిక పాఠశాల వరకు విద్యార్థులతో డాక్టర్. జ్యోతి రాణి,డాక్టర్.నాగ వినుత,ఆధ్వర్యంలో పల్స్ పోలియో పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ 0-5 సంవత్సరాలలోపు పిల్లలు,కి పోలియో చుక్కలు వేయించాలన్నారు.మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. అలాగే కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.ఆదివారం పోలియో క్యాంపెయిన్ అనంతరం సోమవారం నుంచి మూడు రోజుల పాటు డోర్ టు డోర్ టీమ్‌లు లబ్ధిదారుల ఇళ్లను సందర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ లు షేక్ షఫీ చిన్నయ్య పీహెచ్ఎన్ లు జ్యోతి నీరజ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## సార్వత్రిక ఎన్నికలకు ప్రతిష్ట ఏర్పాటు చేయాలి. కలెక్టర్ హరి నారాయణన్

**ఉదయగిరి మేజర్ న్యూస్** త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కలెక్టర్ ఎం .హరి నారాయణన్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం ఉదయగిరి నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఈవీఎంలను భద్రపరచడం ,ఈవీఎంల ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల కోసం బీసీ బాలికల వసతి గృహంలోని గదులను కలెక్టర్ పరిశీలించారు. తొలుత తాసిల్దార్ కార్యాలయంలో ఉదయగిరి నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయం కోసం ఏర్పాటు చేసిన గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల ముందస్తు ఏర్పాట్లలో భాగంగా భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. ఈ వి ఎం ల భద్రత, స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, సిబ్బంది శిక్షణ, నామినేషన్ల స్వీకరణకు ఆర్వో కార్యాలయం ఏర్పాటు, సిబ్బంది వసతి సౌకర్యాలు మొదలైన ఏర్పాట్లను పరిశీలించినట్లు ఆయన చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపడుతున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**పోలింగ్ కేంద్రం తనిఖీ**

దుత్తలూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.



ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు మొదలైన అన్ని మౌలిక వసతులను సమకూర్చాలన్నారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటిస్తూ పోలింగ్ కేంద్రంలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్, ఉదయగిరి, వింజమూరు, కలిగిరి, దుత్తలూరు తాసిల్దార్లు నెహ్రూ బాబు, కృష్ణారెడ్డి, కిషోర్ బాబు, యశోద, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఏఎస్ పేటకు ఫ్రీజర్ అందజేసిన కంచి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్పేట పంచాయతీకి ఆత్మకూరుకు చెందిన శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి సొంత నిధులతో ఫ్రీజర్ ను అందజేశారు గత రెండు నెలల క్రితం ఏఎస్పేట సర్పంచ్ షేక్ జిలాని భాష గ్రామస్తులు తో కలసి ఏఎస్పేటకు ఫ్రీజర్ ను అందజేయాలని కంచి పరమేశ్వర్ రెడ్డిని కోరడంతో వెంటనే స్పందించిన ఆయన శనివారం ఫ్రీజర్ ను ఏఎస్ పేటకు తీసుకువచ్చి బహూకరించారు అలాగే వైకుంఠ రథం ఆత్మకూరులో అందుబాటులో ఉంటుందని అవసరమైన వారు సమాచారం అందించిన వెంటనే ఏఎస్ పేటకు పంపుతామని తెలిపారు ఈ సందర్భంగా ఏఎస్పేట గ్రామస్తులు హిందూ స్మశానానికి బోరు షెడ్డు ఏర్పాటు చేయాలని కంచి పరమేశ్వర్ రెడ్డిని కోరడంతో త్వరలో బోరు షెడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఈ మేరకు ఏఎస్పేట గ్రామస్తుల తరఫున కంచి పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో ఆయన వెంట కుడుముల సుధాకర్ రెడ్డి రాంపల్లి ప్రసాద్ రెడ్డి శేషారెడ్డి ఏఎస్ పేట గ్రామస్తులు నీలం గోవిందయ్య సీనయ్య వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు

## ఎన్నో అవమానాలు ఎదుర్కొని సమాజసేయస్సు కాంక్షించి ముందుకు నడుస్తున్న పవన్ కళ్యాణ్ వెనక నడవడానికి మేమంతా సిద్ధం



**నెల్లూరు మేజర్ న్యూస్** అంటూ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యం లో సుబేదారు పేట నందు వారి కార్యాలయం లో జనసేన పార్టీలో చేరిన సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ టీం కోటయ్య టీం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ నుంచి కోటయ్య అతను టీం జనసేన పార్టీలో చేరడం సంతోష దాయకం ఎవరికోసమైతే పవన్ కళ్యాణ్ కష్టపడుతున్నారు ఆ యువతంతా కూడా ఆయన వెన్నంటే నడవడానికి సిద్ధంగా ఉంది. క్షుణ్ణంగా ఆలోచించి తీసుకున్న వారిని నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు.. బీరు బిర్యానీ డబ్బుకి లొంగకుండా పార్టీలో కష్టపడి పని చేయడానికి వస్తున్న యువతకి మంచి నిర్దేశం చేసి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు ఆచరణలో పెడతామని తెలిపారు.

## 31వ తేదీ లోపు మున్సిపల్ పొన్ను బకాయాలను చెల్లించండి.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరు పట్టణంలో ఖాళీ స్థలము. ఆస్తి మరియు ఇంటి పన్నుల చెల్లింపు దారులు తమ బకాయిలను మార్చి 31వ తేదీ లోపల చెల్లించిన. వారికి ప్రభుత్వం వడ్డీ మాఫీ చేస్తుందని అవకాశాన్ని పన్ను చెల్లింపు దారులు వినియోగించుకోవాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. శనివారం గూడూరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కమీషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం పురపాలకు సంగమం కు చెల్లించవలసిన ఆస్తి మరియు ఖాళీ స్థలముల పన్నుల బకాయిల
పై వడ్డీ మాఫీ ప్రకటించినందని మార్చి 31వ తేదీలోగా పూర్తి బకాయి చెల్లించిన వారికి వడ్డీ మాఫీ ఉంటుందని తెలిపారు అలాగే ట్రేడ్ లైసెన్సులు మార్చి నెల ఆఖరి లోపల చెల్లించాలని ఏప్రిల్ ఒకటి నుండి అపరాధ రుసుము విధించడం జరుగుతుందని వెల్లడించారు పట్టణ ప్రజలందరూ మున్సిపాలిటీకి చెల్లించవలసిన పన్నులను చెల్లించి పట్టణాభివృద్ధి సహకరించాలని కోరారు. .



## అన్ ఎయిడెడ్ స్కూల్స్ లో ఉచిత ప్రవేశాలు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్:**ఆత్మకూరు మండలములోని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరాని కి ఒకటవ తరగతి లో ఉచితముగా ప్రవేశం కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు మండల మండల విద్యాశాఖ అధికారులు నజీర్ బాష మరియు చలపతి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టము ప్రకారము ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాల ల్లో 25 శాతం సీట్లు దారిద్ర్య రేఖకు దిగువనున్న ఎస్సి, ఎస్టి, బీసి, మైనారిటీ, అనాధలు, విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు) హెచ్ఐవి బాధిత పిల్లలకు కేటాయించినట్లు వారు తెలియజేశారు. తమ సమీప పాఠశాలల్లో చేరాలనుకునే విద్యార్థులు తమ ఆధార్, కులము, ఆదాయ ధృవీకరణ, రేషన్ కార్డు, ఫోటో ల తో మీ సమీపంలో సచివాలయం లేదా నెట్ సెంటర్ల లో మార్చి 14వ తేది లోపు ఆన్లైన్ లో మాత్రమే https://cse.ap.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరములకు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయము ఆత్మకూరు నందు సంప్రదిం చాలని మండల విద్యాశాఖాధికారులు నజీరబాష, చలపతిలు పేర్కొన్నారు.

### చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలి - డాక్టర్ అస్మా



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** అయిదేళ్లలోపు చిన్నారులందరికి తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని ఆత్మకూరు అర్బన్ పి హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా కోరారు. పోలియో కార్యక్రమ అవగాహన కోసం శనివారం పట్టణంలో ఆమె ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఫ్లెక్సీలు, ప్లే కార్డులు చేత బూనిన సిబ్బంది నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అస్మా మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం లో భాగం గా అవగాహన ర్యాలీ ఏర్పాటు చేసామన్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పల్స్ పోలియో (%చీ×ణ%) కి సంబంధించిన 61 బూత్లు మార్చి 3,4,5 తేదీలలో ఆత్మకూర్ రూరల్(మహిమలూరు) మరియు ఆత్మకూర్ అర్బన్ లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో 2 ట్రాన్సిట్ బూత్లు (ఆత్మకూర్ డిపో, %వీ+=% బస్టాండ్) మరియు 2 మొబైల్ బూత్లు ఉంటాయని,రామైనింగ్ బూత్లు పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలలో ఏర్పటు చేయడము జరుగుతుందన్నారు.పల్స్ పోలియో కార్యక్రమం లో భాగం గా 0-5 సంవత్సరాల పిల్లలు అందరికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం కి సంబందించి ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి టీకా పిల్లలకి ఎలా వేయాలి అన్న జాగ్రత్తల గురించి ఇప్పటికే శిక్షణ ఇచ్చి వివరించడం జరిగిందన్నారు.పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని, తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఆదివారం పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ అస్మా కోరారు.ఈ కార్యక్రమం లో %వీూఎజుూ% ఎస్.సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఈస్ట్ వుడ్స్ఇంగ్లీష్ పాఠశాలలో ఘనంగా రైమ్స్ డే

**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు గ్రామ సమీపంలోని ఈస్ట్ వుడ్స్ ఇంగ్లీష్ పాఠశాలలో శనివారం రైమ్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల చిన్నారులతో కార్యక్రమాన్ని జరిపించారు ఈ కార్యక్రమంలో ఆంగ్ల భాషలోని రైమ్స్ ను చక్కగా అభినయంతో పాటు గానం చేశారు వారు పాడడం చక్కగా వినసొంపుగా ఉంది చిన్నారుల గాత్రం గంభీరంగాను గేయానికి అనుకూలంగానూ అలరింది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇప్పటి నుండే చిన్నారులలో ఆంగ్ల భాష పట్ల మక్కువ పెంచి పట్టుత్వాన్ని సాధించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు ప్రస్తుత పరిస్థితులలో ఆంగ్ల భాష యొక్క ఆవశ్యకత ఎంతైనా ఉందని ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని తెలిపారు ఈ కార్యక్రమాలను ఉపాధ్యాయునిలు ఎంతో చక్కగా వారికి శిక్షణ ఇచ్చి వారి ఆంగ్ల భాషా పటుత్వానికి దోహదపడుతున్నారని అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు కౌసల్య స్రవంతి రాణి అరుణ చిన్నారులు తదితరులు ఉన్నా

## శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 30000 దాతృత్వం







**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :**శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఆత్మకూరు పట్టణంలో ఇటీవల మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు ఒక్కొక్కరికి 10000 వంతున శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దాతృత్వం చేశారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులోని జేఆర్ పేటలో ఇటీవల మృతి చెందిన ఇమ్మిడిశెట్టి జనార్ధన్ కుటుంబ సభ్యులను నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి 10000 ఆర్థిక సహాయం అందజేశారు. 19వ వార్డు పరిధిలోని కొత్త ఆదమ్మ ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించిన నిత్య అన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి ఆ కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం అందజేశారు. 16 వార్డు పరిధిలోని ముస్లిం వీధిలో ఇటీవల మృతి చెందిన ఖాజా రంతుల్లా కుటుంబానికి నిత్య అన్నదాత కంచిపరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి 10000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా 19 వ వార్డు నాయకుడు కొండ వెంకటేశ్వర్లు, ఐదో వార్డు నాయకుడు మధు మాట్లాడుతూ నిత్యా అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు రాహిసా బేగం, ఆఫ్రిన్ లు, ట్రస్ట్ సభ్యులు రాంపల్లి ప్రసాద్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, రాంరెడ్డి అశోక్ రెడ్డి, ఇతర ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన దశాబ్దాల రెవిన్యూడివిజన్ కల - తీరని భవనాల ఆశ



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు ప్రజల చిరకాలవాంఛగా ఉన్న రెవిన్యూ డివిజన్ కలనెరవేరి దశాబ్ధం దాటినా ఆకార్యాలయానికి నూతన భవనాల ఆశమాత్రం ఇంకా నెరవేరలేదని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు. 2013లో ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ గా ఏర్పడింది. 10మండలాల ప్రజలకు రెవిన్యూ డివిజన్ చేరువైంది. అప్పట్లోనే ఆర్డీవో కార్యాలయ భవనాలకు నిధులు కూడా మంజూరుకాగా పనుల ప్రారంభంలో అంతులేని జాప్యం జరిగి ఎట్టకేలకు ఐదేళ్ళ క్రితం ప్రారంభమయ్యాయి. కానీ నిధులు విడుదల కానందున పనులు అర్ధాంతరంగా నిలిచిపోయి ఆ భవనాల గోడలు దర్శనమిస్తున్నాయి. అనాదిగా ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ కావాలి, ఇక్కడ సబ్కోర్టు ఏర్పాటు కావాలి అని దశాబ్దాల తరబడి ఈప్రాంత ప్రజలు కోరుకుంటుండేవారు. 2012లో ఇక్కడ ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరును మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేయించడంతోపాటు తనకు సన్నిహితులుగా ఉన్న అప్పటి రెవిన్యూ మంత్రి డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డితో మాట్లాడి ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ ప్రతిపాదించి మంజూరు చేయించారు. 2013జూన్25 వ తేదీనుండి ఆత్మకూరులో రెవిన్యూ డివిజన్ సేవలు ఆరంభమయ్యాయి. ఆత్మకూరు, అనుమసముద్రంపేట, అనంతసాగరం, వింజమూరు,కలువాయి,చేజర్ల,సంగం,సీతారామపురం,ఉదయగిరి,మర్రిపాడు మండలాలు ఈ రెవిన్యూ డివిజన్పరిధిగా ప్రభుత్వం నిర్ణయించింది. జల్లాల పునర్విభజనలో వింజమూరు మండలాన్ని కావలి డివిజన్లో చేర్చారు. ఇక్కడ రెవిన్యూడివిజన్ ఏర్పాటుతో ఈ మండలాల ప్రజలు నెల్లూరు,కావలి,గూడూరు ఆర్డీవో కార్యాలయాలకు వెళ్ళే బెడద తప్పింది. ఆర్డీవో కార్యాలయాన్ని తాత్కాలికంగా స్థానిక మండలపరిషత్ సమావేశమందిరం, పాత కార్యాలయంలో ఏర్పాటు చేయగా నేటికీ అక్కడే అరాకొరా వసతులతో కొనసాగుతోంది. ఆర్డీవో కార్యాలయం ఆత్మకూరుకు రావడంతో రెవిన్యూపరమైన అంశాలకు దూరప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడే సేవలందుతున్నాయని సంబరపడుతుండగా వసతులు సక్రమంగా లేని భవనాల్లో ఇంకా కొనసాగుతుండడం విచారకరమంటున్నారు. అప్పట్లో ఆర్డీవో, తహశిల్దారు,సబ్ట్రెజరి కార్యాలయాలకు నూతన భవనాల నిర్మాణం కోసం 3కోట్ల రూపాయలను ఆనం రామనారాయణరెడ్డి మంజూరు చేయించారు. అయితే అందులో సబ్ట్రెజరి శాఖ వారు మాత్రం తాము ప్రత్యేకంగా నిదులు మంజూరు చేసి ఒకే కాంప్లెక్స్గా కాకుండా స్వంతంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నారు.. కాగా ఆర్డీవో, తహశిల్దారు కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు ఎట్టకేలకు ఐదేళ్ళక్రితం ప్రారంభించారు. కానీ కాంట్రాక్టరుకు బిల్లులు చెల్లించనందున నిర్మాణం శ్లాబ్ దశలో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఇక ఆభవనాల నిర్మాణ పనులు ఇప్పట్లో పున:ప్రారంభమయ్యేలా లేవని సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వం పరిశీలించి నిధులు విడుదల చేసి ఈ భవనాలు పూర్తిచేయించేలా, నూతన భవనాల్లో ఆర్డీవో కార్యాలయం నిర్వహించేలా చూడాలని సర్వత్రా కోరుతున్నారు. మరో నాలుగునెలల్లో ఎన్నికలు రానుండగా ఈలోగా మరి నిధులు మంజూరై పనులు ప్రారంభిస్తారేమో చూడాల్సి ఉంది.

## వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తోనే మా పయనం .

### రాష్ట్ర కార్యదర్శి కసుమూరు హరిచంద్ర రెడ్డి వెల్లడి.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తోనే మా పయనం అంటూ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి. టిడిపి పార్టీలోకి వెళు _న్నామని. గూడూరు పట్టణానికి చెందిన. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరు హరిచంద్ర రెడ్డివెల్లడించారు.శనివారంగూడూరుపట్టణంలోని తూర్పు వీధిలో ఉన్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరు హరిచంద్ర రెడ్డి నివాసానికి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ .నాయకులు విచ్చేసి మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసి స్వాగతం పలికారు .హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ సోదరులతో సమానమైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి నడుస్తామని రాబోయే ఎన్నికలు అహంకారానికి అభిమానానికిమధ్యజరుగుతున్నా యని అందరం తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్ ,భాస్కర్ రెడ్డి ,పులిమి శ్రీనివాసులు ,శివకుమార్,ప్రణీత్ యాదవ్ ,తదితరులుపాల్గొన్నారు. .

# కిలివేటి సంజీవయ్యను భారీ మెజార్టీతో గెలిపించండి. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.





**సూళ్లూరుపేట (మేజర్ న్యూస్):** సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాబోవు ఎన్నికల్లో పోటీ చేయబోతున్న కిలివేటి సంజీవయ్యను స్థానిక నాయకులు, కార్యకర్తలు తమ తమ వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి కలసికట్టుగా పనిచేసే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. సూళ్లూరుపేట లోని టి. వి. ఆర్. ఆర్. కళ్యాణ మండపంలో శనివారం రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూళ్లూరుపేట, నాయుడుపేట, ఓజిలి మరియు తడ సీనియర్ వైయస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సభ దువ్వూరు బాలచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర నిర్వహించిన నాటి నుండి పార్టీని అంటిపెట్టుకుని ఉన్నామని, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కొన్ని సందర్భాలలో అసంబద్ధ నిర్ణయాలు తీసుకుంటూ టిడిపి వారికి కొమ్ముకాస్తున్నారని తన ఆవేదనను వ్యక్తం చేశారు. అలాగే సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి మాట్లాడుతూ మేము సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకి వ్యతిరేకంగా చాలా వరకు పోరాటం చేసాము కానీ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అధిష్టానం ఎవరినైతే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిందో వారికి మద్దతు తెలిపాలని జగన్మోహన్ రెడ్డి స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున మనకు మనకు అంతర్గత విభేదాలు ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి విజయాన్ని దృష్టిలో పెట్టుకొని సులూరుపేట వైసీపీ అభ్యర్థి అయినటువంటి సంజీవయ్యను అఖండ మెజారిటీతో గెలిపించాలని శ్రీమంత్ రెడ్డి కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎలక్షన్ కిలివేటి సంజీవయ్యకు నెలవల సుబ్రహ్మణ్యం కు పోటీ కాదని చంద్రబాబు నాయుడు కి జగన్మోహన్ రెడ్డి కి జరుగుతున్న యుద్ధమని, ఈ యుద్ధానికి అందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. సులూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ నాకు తెలిసి నేను ఏ తప్పు చేయలేదని ఒకవేళ ఏదైనా తప్పు చేసి ఉంటే క్షమించండి అని మరీ మరీ ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే దానిని కచ్చితంగా ఎమ్మెల్యే సమక్షంలోనే నేను ఏ తప్పు ఉన్నా సరిదిత్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వైసిపి నాయకులు మరియు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన వైకాపా నాయకులు.





**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి దంపతులు, నాయుడుపేట మండలం మర్లపల్లి సర్పంచ్ మంజుల - రవీంద్ర దంపతులు మొదలగు అనేకమంది నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా తెలుగుదేశం పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలోకి చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి అభినందనలు తెలిపిన చంద్రబాబు నాయుడు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా 786 రఫీ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరములుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అవమానాలకు అన్యాయానికి గురవుతూ తాము అనుభవించిన ఆవేదన నేటితో తీరిందని, పెద్ద మనసుతో తమను పార్టీలోకి ఆహ్వానించిన నారా చంద్రబాబునాయుడు కి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని నెలవల విజయ్ శ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని 786 రఫీ మరియు కట్టా వెంకటరమణారెడ్డి దంపతులు తెలిపారు.

## చంద్రబాబు సభలో "దావా "





**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** నెల్లూరు లో శనివారం జరిగిన తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న సమావేశంలో ఆత్మకూరుకు చెందిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచలరావు పాల్గొన్నారు. ఆత్మకూరు నుండి పెంచలరావు తన అనుచరులతో ప్రత్యేక వాహనంలో బయలుదేరి నెల్లూరు కు వెళ్లారు. నెల్లూరు లోని వి పి ఆర్ కాన్వెంక్షన్ హాల్ లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టిడిపి లో చేరే కార్యక్రమంలో పెంచలరావు పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం నాయకులను దావా కలిసి ఆత్మకూరు నియోజకవర్గ పరిస్థితులను గురించి చర్చించి ఇక్కడి పరిణామాలు వివరించారు.

# సమయపాలన పాటించని సచివాలయం సిబ్బంది





## కొత్తపల్లి సచివాలయంలో ఒకే ఒక్కరు... కానరాని సిబ్బంది

**దొరవారిసత్రం (సూర్య) మేజర్ న్యూస్:-** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉన్న ఆ కార్యాలయాల్లో సిబ్బంది పని వేళలు పాటించడం లేదని కొత్తపల్లి సచివాలయం నిదర్శనంగా ఉంది. దొరవారి సత్రం మండల పరిధిలోని కొత్తపల్లి సచివాలయంలో

7 మంది సిబ్బంది ఉండగా శనివారం ఒకే ఒక్కరు ఆయనే గ్రామ సచివాలయ కార్యదర్శి దర్శనమిస్తున్నారు. పంచాయితీ పరిధిలో ప్రజా అవసరాల దృష్ట్యా డిజిటల్ అసిస్టెంట్, ఏఎన్ఎం,మహిళా పోలీస్,వెల్ఫేర్ అసిస్టెంట్ తదితర సిబ్బంది ఉన్నారా! ఉండి నిధులకు డుమ్మా కొట్టారా అన్న సంగతి ఆ గ్రామ ప్రజలకు ప్రశ్నగా ఉంది.ఉదయం 10-30గంటలకు రావాల్సిన సిబ్బంది 11-30గంటల అయినా ఆ సిబ్బంది కుర్చీలు ఖాళీగానే ఉండడంతో విధులకు రాలేదని నిదర్శనంగా ఉంటుంది. వెల్ఫేర్ అసిస్టెంట్ పెన్షన్ డబ్బులను విత్ డ్రాల్ చేసేందుకు బ్యాంకుకు వెళ్లినట్లు అక్కడున్న పంచాయతీ కార్యదర్శి తెలిపాడు. అయితే మండల స్థాయి పర్యవేక్షణ అధికారులు సచివాలయ సిబ్బంది హాజరు పరిశీలించడం లేదనే తెలుస్తోంది.సంబంధిత శాఖల సిబ్బంది సకాలంలో సచివాలయానికి రాకపోవడం, వచ్చిన వారి పనులు పై వెళ్ళుతుండడంతో ప్రజా సమస్యలు పరిష్కరించలేకపోతున్నారని ప్రజానీకం వాపోతున్నారు.సంబంధిత అధికారులు సచివాలయ సిబ్బంది పనితీరుతో పాటు, సమయపాలన పాటించే విధంగా,ప్రజలకు అందుబాటులో ఉండేట్లు దిద్దుపాటు చర్యలు చేపట్టాలని ప్రజల అభిప్రాయం ఉంది.

## అమరావతి పాఠశాలలో వైభవంగా సరస్వతీ దేవి పూజ.

**పొదలకూరు మేజర్ న్యూస్..** పట్టంలోని అమరావతి పాఠశాలలో ఘనంగా సరస్వతిదేవి పూజ మరియు ఫేర్ వెల్ పార్టీని జరిపారు.తొలుత పాఠశాల ఆవరణం అంతా రంగు రంగుల ముగ్గులతో,మామిడి తోరణాలతో అలరించారు.పాఠశాల కరెస్పాండంట్ కె.సురేష్ మరియు ఆయన సతీమణి మంజుల గార్లు సరస్వతి దేవి కి హెూమం నిర్వహించి వేద మంత్రోచ్చారణలతో, వేద పండితుల సాక్షిగా పూజలు నిర్వహించారు.9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులు పూజలో పాల్గొన్నారు.10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలకు కావలసిన ప్యాడ్ లు, పెన్, పెన్సిల్..మొ.అందించారు.మధ్యాహ్నం నుండి 9వ తరగతి విద్యార్థులు, 10వ తరగతి విద్యార్థులకు ఫేర్ వెల్ పార్టీ నిర్వహించారు. హుషారైనా పాటలతో, డాన్స్ లతో అందరినీ అలరించారు.ఫార్మాటివ్ అసెస్మెంట్ %×ఎ% లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రధమ,ద్వితీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

## బిజెపితోనే ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

**-బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జున రెడ్డి**




మర్రిపాడు మేజర్ న్యూస్ :కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్తూ మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బిజెపి తలపెట్టిన ప్రజా పోరు కార్యక్రమం శనివారం మర్రిపాడు మండల అధ్యక్షులు మస్తాన్ ఆధ్వర్యంలో డీసీ పల్లి,భీమవరం, చుంచులూరు సింగనపల్లి, జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి ఆత్మకు నియోజకవర్గం రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జి రెడ్డి పాల్గొని ప్రసంగించారు.
సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జి రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కావచ్చు,రాష్ట్రానికి కావచ్చు కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు ఇస్తుందని, నరేంద్ర మోడీ గారు చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు దేశ ప్రజలు రెండుసార్లు బిజెపికి అవకాశం ఇచ్చారని, ఈసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి మరొకసారి అవకాశం ఇవ్వాలని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అప్పుడు డబల్ ఇంజిన్ సర్కారుతో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలను కోరారు. అదే విధంగా ఆత్మకూరు నియోజకవర్గం అనేక సంవత్సరాలు నుంచి రాజకీయంలో ఉండి చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాను అని చెప్తూ ఓట్లు వేపించుకోవడం తప్ప ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి లేదని, అదేవిధంగా పరిశ్రమలు లేవని ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా మంత్రులుగా పనిచేసి ఈ నియోజకవర్గానికి సొంత మండలం మర్రిపాడు మండలానికి చేసింది ఏమీ లేదని, జరిగిన అభివృద్ధి ఏదైతే ఉందో నియోజకవర్గంలో ఉన్నటువంటి హైవేలు కావచ్చు గ్రామాల్లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులు కావచ్చు కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే జరుగుతుందని కావున ప్రజలందరూ రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మర్రిపాడు మండల అధ్యక్షుడు మస్తాన్, బిజెపి నాయకులు సుబ్బయ్య, సురేష్,ఆళ్ల మధుసూదన్, సుమంత్, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడే పల్స్ పోలియో






**- ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి**

**-- జిల్లావ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు**

**- - జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య**

నెల్లూరు, కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)జిల్లా వ్యాప్తంగా 0 నుంచి ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య పిలుపునిచ్చారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ నుంచి వి ఆర్ సి కూడలి వరకు నర్సింగ్ విద్యార్థులతో పల్స్ పోలియో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ పెంచలయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 3న ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు వరకు వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా ఏర్పాటు చేసిన పోలియో బూత్ లలో పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 3 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు అని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. గత 14 ఏళ్లుగా దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈసారి కూడా ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఇటీవల పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో ఆరు పోలియో కేసులు నమోదయ్యాయని, ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండి తమ చిన్నారులకు పోలియో చుక్కలను వేయించడం తమ బాధ్యతగా గుర్తించాలన్నారు. ఏ కారణంచేతనైనా పోలియో చుక్కలు వేసుకోని చిన్నారులకు ఈనెల 4,5,6 తేదీల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేయన్నునట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఖాదర్ వలీ, పిఎంపి అసోసియేషన్, రోటరీ క్లబ్ పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఈవియంలను వ్యతిరేకిద్దాం - బ్యాలెట్ ను స్వాగతిద్దాం

కోట,మేజర్ న్యూస్ తిరుపతిజిల్లా, కోట మండలం, విద్యానగర్ గాంధీ బొమ్మ మెయిన్ సెంటర్ వద్ద, %జుఎవీ% లు వద్దు. బ్యాలెట్ ముద్దు కార్యక్రమం నిర్వచించారు. ఈ కార్యక్రమం ద్వారా, గౌరవ భారత రాష్ట్రపతి వారికి, భారత ఎన్నికల ప్రధాన అధికారి వారికి ఉత్తరం ద్వారా ఈ వి ఎం లపై వ్యతిరేకతను తెలియజేసెందుకు పోస్ట్ కార్డు ఉద్యమంలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు నేను సైతం అంటూ మీ వంతు సహకారాన్ని అందించాలని కోరుతూ, సామాజిక కార్యకర్త, మరియు "లోకం చెప్పని నిజం" దినపత్రిక సంపాదకులు, షేక్ రఫీ . అందుబాటులో ఉన్న వారిని ఆహ్వానిస్తూ... పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగస్వామ్యులను చేయడం జరిగింది.ఈ సందర్భంగా, సామాజిక కార్యకర్త షేక్ రఫీ. మాట్లాడుతూ, ఈ వి ఎం లను కనిపెట్టిన దేశాలు సైతం నేడు బ్యాలెట్ విధానాన్ని అనుసరిస్తున్న తరుణంలో, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం గల మన దేశంలో, బ్యాలెట్ విధానాన్ని కాదని, ఈ వి ఎం లపై ఆధార పడడం శోచనీయమని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ ప్రక్రియను కొనసాగించేందుకు ప్రభుత్వ అధికారులు, ఎన్నికల నిర్వహణ అధికారులుచర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో, పలు విద్యా సంస్థలలో ప్రిన్సిపాల్ గా పని చేసిన సీనియర్ అధ్యాపకులు బి రంగనాథ్, విలేకరులు సురెంద్రబాబు, హెచ్ ఎం టీ వి రిపోర్టర్ శ్రీరామ్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ పైప్ లైన్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్.



నాయుడుపేట (మేజర్ న్యూస్):నాయుడుపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం పట్టణ పరిధిలో జరుగుతున్న గ్యాస్ పైప్ లైన్ పనులను సంబంధిత అధికారులతో కలిసి నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాస్ పైప్ లైన్ గుత్తేదారులతో కలసి సమీక్ష నిర్వహిస్తూ పట్టణంలో గుంతలు తీయడంలో మరియు వాటిని కూల్చడంలో జాగ్రత్తలు పాటించాలని లేనియెడల నాయుడుపేట మున్సిపాలిటీ జారీ చేసిన అంగీకరాన్ని రద్దు చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. గ్యాస్ పైప్ లైన్ తవ్వకాలను మున్సిపల్ శాఖ సిబ్బంది పర్యవేక్షణలోని నిర్వహించాలని, మరియు పైపులైను పూడ్చివేత పనులను కూడా తమ సిబ్బంది సమక్షంలో నాణ్యతగా పూడ్చివేత పనులు చేయాలని లేనియెడల కఠినమైన చర్యలు తీసుకుంటామని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఎం జనార్ధన్ రెడ్డి హెచ్చరించారు.ఖ

# శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి దేవస్థానం. నూతన పాలక మండలి నియామకం.

**గూడూరు .మేజర్ న్యూస్.** గూడూరు పట్టణంలోని అతి పురాతనమైన శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి దేవస్థానం నూతల పాలక మండల కమిటీని శనివారం ఎన్నుకోవడం జరిగింది .ఆలయ కమిటీ చైర్మన్గా చైర్మన్ గా రెండవసారి బొమ్మిడి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎందుకున్నారు.పాలకమండలి సభ్యులుగాగుబ్బ నరసింహారావు, దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి, మందిపాటి శ్రీనివాసులు, శోధింపక సంపూర్ణ,రాపూరుశాంతి,కుడుముల శ్రీవాణి, బండి విజయ పల్లం వెంకటరత్నమ్మ ను నియమిస్తూ దేవదాయ శాఖ ఉత్తరాలు జారీ చేసింది. ఈ సందర్భంగా పాలకమండలి చైర్మన్ బొమ్మిడి శ్రీనివాసులు రెండవసారి ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా బొమ్మిడి శ్రీనివాసులు మాట్లాడుతూ 40 లక్షల రూపాయలతో దేవస్థానం లో గాలిగోపురం నిర్మాణం. రాబోయే రోజులలో గూడూరు ప్రజలు సహకారంతో ధర్మరాజుల స్వామి తిరణాలు చేయడానికి ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. తనకు రెండవసారి చైర్మన్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులుకొట్టు సత్యనారాయణ.

సైన్స్ అండ్ టెక్నాలజీ, అటవీ-పర్యావరణ శాఖ, భూగర్భ గనుల శాఖామాత్యులుపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఉప ముఖ్యమంత్రికె .నారాయణస్వామి.రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి శాసనమండలి సభ్యులు



ప్రభుత్వ విప్ మేరిగా మురళీధర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి.స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్పోణక దేవసేనమ్మ.వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుల కోడూరు మీరా రెడ్డి. వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు నాసిన నాగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

**- ప్రజల ఆశీస్సులతో రానున్న టీడీపీ ప్రభుత్వంలో ప్రజారంజకపాలన ఖాయం**

**- తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా నెలవల విజయశ్రీ గెలిపించుకుందాం**

**"యువత ప్రధాన కార్యదర్శి మల్లేపల్లి సుబ్రహ్మణ్యం"**

**దొరవారిసత్రం (సూర్య) మేజర్ న్యూస్:-**వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంఅభివృద్ధి అనేది శూన్యమైపోయి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ దొరవారిసత్రం మండలం యువత జనరల్ సెక్రటరీ మల్లేపల్లి సుబ్రహ్మణ్యం అన్నారు.రాబోయే ఎన్నికల్లో భారీ ఓటమితో వైసిపి పార్టీ ప్రజాక్షేత్రం లో వైసిపి ప్రభుత్వం సైకో సీఎం జగన్ మోహన్ నుండి తుడిచిపెట్టుకు పోయేలా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు



నాయుడు 175 కి 175సీట్లు అందించే దానికి ప్రజలు సంసిద్ధం ఉన్నారు,ఆయన ముఖ్యమంత్రి ని చేసుకుంటాం.తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ ని 50,0000 ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని , దొరవారిసత్రం మండలని, అభివృద్ధి పథంలో నడిపించుకుంటామని ఆయన తెలిపారు.

# వెంకటగిరి టిడిపి అభ్యర్థి ప్రకటనపై తొలగిని అనిచ్చితి

**దక్కిలి మేజర్ న్యూస్ :** వెంకటగిరి టిడిపి అభ్యర్థి ప్రకటనపై గత కొన్ని రోజులుగా రకరకాల ఊహాగానాలు కథనాలు విస్తృతంగా వ్యాప్తి చెంది ఎవరికి వారే అభ్యర్థిని నేనే అనే పరిస్థితి ఉండేది. ఎట్టికేళ్లకు ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లుగా ఖరారు అయింది . ఇప్పుడు మండలంలో టిడిపి శ్రేణులు, అటు వైకాపా శ్రేణులు సైతం కురుగొండ రామకృష్ణ, లేదా మస్తాన్ యాదవ్ ఇద్దరిలో ఎవరికి వెంకటగిరి బరిలో నిలిచే అవకాశం ఉంటుందని అందరిలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. మొదటినుండి పార్టీలో ఉంటూ పార్టీ కోసం, కార్యకర్తల కోసం ఇక్కడే ఉంటూ వెంకటగిరి సీటు కురుగొండ్ల రామకృష్ణకు కచ్చితంగా వస్తుందన్న ఆశ నమ్మకం ప్రతి ఒక టిడిపి కార్యకర్త నాయకులు అందరిలో ఉండేది కురుగొండ్ల రామకృష్ణ సైతం గత ఓటమిని ఈదపా విజయంతో ముందుకు వెళ్లాలన్నా గట్టి సంకల్పంతో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో వెంకటగిరి కి చెందిన డాక్టర్ మస్తాన్ యాదవ్ సైతం పోటీలో నేనుంటాను పార్టీ నిర్ణయం మేరకు నేను నడుచుకుంటాను అంటూనే తన ప్రయత్నాలను ముమ్మరం చేయడం బిసి అజెండాను మండలంలోని గాక నియోజకవర్గంలో ప్రచారం చేయడంలో సక్సెస్ అయ్యారు. గత ఎన్నికలలో కొంత ఆలస్యం అయినా కురుగొండ్ల రామకృష్ణకు సీటు ఇవ్వడం జరిగేది.





సాక్షాత్ పెంచలకోన దర్శనం చేసుకుని ఎన్నికల ప్రచారం సైతం కె. ఆర్కే చేయడం జరిగింది. అదే రోజు మస్తాన్ యాదవ్ దంపతులు కంచికి వెళ్లి సీటు నాకు ప్రసాదించమని దేవుడిని వేడుకోవడం జరిగింది. అటు వైకాపా అభ్యర్థిగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి బుల్లెట్ స్పీడ్ తో దూసుకుపోతున్నారు. తెలుగుదేశం నుండి ఎవరు పోటీలో ఉంటారు అనే ముసుగు తొలిగితే తప్ప ప్రచార కార్యక్రమం కదిలే పరిస్థితి కనబడటం లేదు. ఇప్పటివరకు వెంకటగిరి నియోజవర్గ మండలాల్లో ఇంతటి సందిగ్ధత చర్చ మునుపు ఎన్నడు జరగలేదు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం తెలుగుదేశం బీసీ అభ్యర్థికి అవకాశం ఇవ్వకపోవడం, పైగా జనసేనతో కలిసి పోటీ చేస్తున్నడంతో మండలంలోని ప్రజలలో రకరకాల అనుమానాలు వెలువడుతున్నాయి. ఇటీవల కాలంలో దక్కిలి మండలంలో డాక్టర్ మస్తాన్ యాదవ్ గత కొన్ని నెలలుగా విస్తృతంగా పర్యటించడం తన సామాజిక వర్గం, బీసీ కులాల సైతం తను పట్టు సాధించాడు. అందుకు వారు ఇప్పుడు వెంకటగిరి టిడిపి సీటు బీసీ అభ్యర్థులకు ఇవ్వాలన్న ఆలోచన చేస్తున్నారు. మెజార్టీ తెలుగుదేశం క్యాడర్ మాత్రం తెలుగుదేశం అధిష్టానం నిర్ణయంపై కొంత బాధ ఉన్న పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామని వారు అంటున్నారు.

## 84 లక్ష రూపాయలు తో గూడూర మండలంలో అభివృద్ధి. పనులు.. జడ్పిటిసి యామిని వెల్లడి



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** 20 22 నుంచి 20 24 వరకు సుమారు రెండున్నర సంవత్సర కాలంలో. జిల్లా పరిషత్ 84 లక్షల రూపాయలతో గూడూరు మండలంలో పలు అభివృద్ధి పనులను చేసినట్లు గూడూరు జడ్పిటిసి సభ్యురాలు యామిని పేర్కొన్నారు. శనివారం పురపాలక సంఘంలోని నెలటూరు జడ్పిటిసి యామిని నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ సౌజన్యంతో 84 లక్షల మంజూరు చేయడం జరిగింది అన్నారు .20 22 సంవత్సరానికి గాను ఈ నిధులతో మండలంలోని మిఠాత్మకూరు సీసీ రోడ్డు నిర్మాణానికి 4 లక్షలు. తిప్పవరప్పాడు సీసీ రోడ్డు నిర్మాణానికి 4 లక్షలు. పగడాల పల్లి సిసి రోడ్డు నిర్మాణానికి 4 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.. 2023 ఆర్థిక సంవత్సరానికి పగడాలపల్లి సిసి నిర్మాణానికి మూడు లక్షలు. నేర్నూరు సిసి రోడ్డు నిర్మాణానికి

2 లక్షలు. నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 12 పంచాయతీలకు 12 .చేతి పంపులను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు ఒక్క లక్ష రూపాయలు మేరా ఖర్చు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. 2024 సంవత్సరానికి గాను సీసీ రోడ్డు నిర్మాణానికి 30 లక్షల రూపాయలతో ప్రతిపాదన పంపడం జరిగిందన్నారు. వైయస్ జగన్ అన్న సేవా సమితి అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఈ నిధులే కాకుండాఎమ్మెల్యే .ఎమ్మెల్సీ .ఎంపీ మండల పరిషత్ నిధుల ద్వారా మండలాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం లక్షలాది రూపాయలను ఖర్చు చేయడం జరిగిందన్నారు. గాంధీజీ కన్న కలలు గ్రామ స్వరాజ్ స్థాపన కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రణాళికను రూపొందించి ఆ దిశగా గ్రామాల అభివృద్ధికి తోడ్పడడం జరిగిందన్నారు. పార్టీలు చిన్న చిన్న మనస్పర్థిలో ఉన్నప్పటికీ తామంతా జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకే పార్టీకి అంకితభావంతో పనిచేసే పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు తామంతా జగనన్న కుటుంబ సభ్యులని పార్టీకి విధేయులుగా ఉండి మండలంలో పదివేలకు పైగా మెజార్టీని సాధించే దిశగా కష్టించి పనిచేసే పార్టీ విజయానికి దోహదపడతామన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉప ఎంపీపీ శ్రీనివాసరెడ్డి విందు ఎంపీటీసీ సభ్యులు వెంకటరెడ్డి సర్పంచ్ గోపాల్. వైసిపి నాయకులు కోటేశ్వరరావు పెంచలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు తగిన న్యాయం జరగాలి: కె.ఎన్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు కావలి బాలయ్య డిమాండ్



**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం,ఏరూరు(అల్లీపురం) గ్రామంలోని కౌరగిరి యశ్వంత్ అనే యువకుడు కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా బొగ్గు బావిలో పడి చనిపోవడంతో కుటుంబం రోడ్డున పడింది. ఈ విషయాన్ని కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కావలి బాలయ్య తీవ్రంగా ఖండించారు.కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం నిర్లక్ష్యం వలన చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని,ఇప్పుడు చనిపోయిన కదిరవేల్,యశ్వంత్ దళిత, గిరిజన కుటుంబాలకు విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

# విజయసాయిరెడ్డికి అభినందనలు తెలిపిన నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....**నెల్లూరు పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసేందుకు వైఎస్ఆర్సీపీ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు, నెల్లూరు జిల్లా వాసి వేణంబాక విజయసాయిరెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారు. నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా నియమితులైన రాజ్యసభ సభ్యులు వేణంబాక విజయసాయిరెడ్డిని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ మేరకు శనివారం ఒంగోలు నగరంలో నిర్వహించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 4వ సిద్ధం సభ నిర్వహణ ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర మంత్రులు కాకాని గోవర్ధన్ రెడ్డి, అంబటి రాంబాబు, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి తదితరులతో కలిసి రీజనల్ కో-ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వేణంబాక విజయసాయిరెడ్డిని కలసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

నెల్లూరు ఎంపీ స్థానం నుండి వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో జిల్లా వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలలో నూతన ఉత్సాహంతో ఫుల్ జోష్ గా మారింది. ఇక ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2019లో వచ్చిన ఫలితాలే(10 కి 10 సీట్లు వైసీపీ ఖాతాలోకి) 2024 ఎన్నికల్లో కూడా పునరావృతం అవుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

# “కావ్య “ఇన్చార్జి తో “ఖాళీ “అయిన కావలి వైసిపి.





### అధిక సంఖ్యలో వైసిపి నాయకులు టిడిపిలో చేరిక.

### కావ్య గెలుపు ఖాయం అంటున్న టిడిపి నేతలు.

**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణంలో రోజురోజుకీ రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కావలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా కార్యా కృష్ణారెడ్డిని అధిష్టానం నియమించడం జరిగింది. కావలి తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను ఏకం చేసి ఒక తాటిం మీద నడిపించిన కావ్య కృష్ణారెడ్డి మీద కావలి నియోజకవర్గం ప్రజలకు ఒక నమ్మకము ఒక భరోసా కలిగింది ఈ భరోసాన్ని ఆధారం చేసుకుని కావలి నియోజకవర్గం లోని వైఎస్సార్సీపీ పార్టీ నుండి ప్రతిరోజు తెలుగుదేశం పార్టీలోకి చేరుతుండడం మనం చూస్తున్నాం. అదే విధంగా శనివారం నెల్లూరు జిల్లా పర్యటనకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో కావలి నియోజకవర్గం వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పార్టీలో చేరడం కావ్య కృష్ణారెడ్డికి ఎంతో బలాన్ని, సంతోషాన్ని ఇచ్చిందని చెప్పుకోవచ్చు. అలాగే రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు అనుచరులు నిన్నటిదాకా వైసీపీలో ఉన్న నాయకులు తెలుగుదేశం పార్టీలోకి శనివారం చేరడం కావలి నియోజకవర్గ వైసీపీలో ఆందోళన మొదలైంది అని చెప్పుకోవచ్చు. ఇంకా రాను రాను వైసిపి ముఖ్య నాయకులు కూడా కావ్య కృష్ణారెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. ఏది ఏమైప్పాటికి కావ్య కృష్ణారెడ్డి కావలి నియోజకవర్గం లో ప్రజలకు కల్పిస్తున్న భరోసాని, ధైర్యాన్ని అందుకొని గ్రామీణ ప్రాంతాల్లో సైతం కావ్య కృష్ణారెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. శనివారం కావలి నుండి అధిక సంఖ్యలో నెల్లూరులో జరిగిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేయడంలో కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మరియు ప్రజలు ప్రముఖ పాత్ర వహించారు అనడంలో సందేహం లేదు. కావలి నియోజకవర్గం లో ఎక్కడ పదిమంది ప్రజలు కూడి చర్చించుకుంటే ఆ చర్చలో కావలి నియోజకవర్గం తెలుగు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి గెలుపు ఖాయం అనే ఒక చర్చ కావలి నియోజక వర్గ ంలో చక్కర్లు కొడుతుంది. ఏది ఏమైనప్పటికీ రోజు రోజుకి తెలుగుదేశం పార్టీ మీద ప్రజలకు పెరుగుతున్న అభిమానం చూస్తుంటే రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి పీఠం ఖాయమని అలాగే కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి గెలుపు ఖాయమని నాయకులు కావలి పట్టణ ప్రజలు ప్రజలు ప్రజా సంఘాలు జోరుగా చర్చించుకోవడం విశేషం.



## మాజీ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మాలేపాటి.

**కావలి మేజర్ న్యూస్:** నెల్లూరు జిల్లా వీ పి ఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ సభకు హాజరయ్యారు. అనంతరం కావలి తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా చంద్రబాబు నాయుడుని కలిసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాలేపాటి ఇచ్చిన పుష్పగుచ్చాన్ని సంతోషంగా స్వీకరించారు.

## నారాయణ లో విజయవంతంగా థైరాయిడ్ శస్త్ర చికిత్స.





**నెల్లూరు మేజర్ న్యూస్:**నారాయణ హాస్పిటల్ లో జనరల్ సర్జరీ వైద్య బృందం డాక్టర్ వి మహిధర్ రెడ్డి, డాక్టర్ జి.వి ప్రకాష్, డాక్టర్ వెంకట హరీష్ థైరాయిడ్ శస్త్ర చికిత్స ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ హాస్పిటల్ లో అన్ని విభాగాలు ఒకే చోట ఉన్నందున, సహకారంతో ఇటువంటి క్లిష్టమైన శస్త్ర చికిత్సలను, విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మెట్రోపాలిటన్ నగరాలలో లక్షల్లో ఖర్చయ్యే ఈ ఆపరేషన్ పేషెంట్ కు ఆర్థిక భారం లేకుండా, ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా చేయడం జరిగింది అని అన్నారు. నారాయణ విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్, డాక్టర్ పొంగూరు నారాయణ ఆరోగ్యశ్రీ పథకం వర్తించని వారి కోసం నారాయణ ఆరోగ్య మస్తు అనే పథకాన్ని 2014లో ప్రారంభించారని తెలిపారు. అనంతరం సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ టి సునంద మాట్లాడుతూ పేషెంట్ కు థైరాయిడ్ గడ్డ చాలా పెద్దదిగా ఉందని, హైపర్ థైరాయిడిజంకు, యాంటీ థైరాయిడ్ మందులు వాడుతున్న కారణంగా అరుదుగా కొత్త దుష్ప్రభావాలకు అవకాశం ఉంటుందని, కామెర్లు, తెల్ల రక్త కణాలు, తగ్గిపోవడం వంటి సమస్యలు ఉంటాయని, కొన్ని ప్రత్యేక మందులు ద్వారా వీటన్నింటినీ నియంత్రించి, ఆపరేషన్ కు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ కృష్ణ చైతన్య, వైద్య నిపుణులు పాల్గొన్నారు.

## స్పందనకు స్పందించిన రెవిన్యూ అధికారులు



**రాపూరు మేజర్ న్యూస్...** రాపూరు పట్టణంలోని ఏడు మంది నిరుపేదలు ఇంటి స్థలాల మంజూరు కొరకు స్పందన కార్యక్రమంలో తాహిసిల్దార్ కు అర్జీలు ఇవ్వడం జరిగింది. అందుకు సంబంధించి శనివారం రాపూరు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ మరియు విఆర్ఓ హరి అర్జీదారుల ఇళ్లకు వెళ్లి వారిని విచారించి ఇళ్ల స్థలాలు మంజూరు కు సిఫారసు చేస్తామని అర్జీదారులుకు తెలియజేయడంతో షేక్ ఖాదర్ ఉన్నిసా, షేక్ మస్తానమ్మ, షేక్ షమీం టకియా జుబేదా బేగం, సయ్యద్ సోనియా, ఉస్మా, సంపూర్ణమ్మలు ఆనందం వ్యక్తం చేయడమే గాక తాహిసిల్దార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.